

డివిజన్‌లో వరి దిగుబడి ఆశాజనకం

ప్రజాశక్తి-మండపేట

ఆలమూరు సబ్ డివిజన్ పరిధిలో వరి దిగుబడి ఆశాజనకంగా ఉందని ఎడి కె.నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన 'ప్రజాశకి'తో మాట్లాడుతూ ఆలమూరు డివిజన్ పరిధిలో ఆలమూరు, మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు ఉండగా వీటిలో ఆలమూరు 9583, కపిలేశ్వరపురం 15758, మండపేట 16296, రాయవరం, 14509 మొత్తంగాను56,119 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారన్నారు. ఈ సీజన్లో 182,409 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. వచ్చేనెల ఆఖరు నాటికి కోతలు పూర్తి కావచ్చునన్నారు. కొనుగోలుకు అన్ని ఆర్‌బికెలను సిద్ధం చేశామని ఇప్పటికే మండలాల వారిగా రెవెన్యూ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించమన్నారు. ధాన్యం కొనుగోలుకు గోని సంచులతో పాటు కొన్నిచోట్ల వాహనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.



2016 అక్టోబర్ 16న జరిగిన జడ్‌పి సమావేశంలో ఘర్షించుకుంటున్న తోట, పిల్లి



ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్

పోరు వీడి... పోటీలో జోడి

- ఒకే వేదికపైకి తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్
- 35 ఏళ్లుగా రాజకీయ వైరానికి చెక్
- రంజుగా రామచంద్రపురం రాజకీయం

సుదీర్ఘ కాలంగా వారిద్దరూ రాజకీయ ప్రత్యర్థులు. 35 ఏళ్లుగా వారిరువురు ముఖాముఖిగా తలపడుతున్నారు. కాని ఈ ఏడాది ఎన్నికల్లో వారిరువురూ కలిసి గెలుపుకోసం పాటుపడుతున్నారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు... శాశ్వత శత్రువులు ఉండబోరమని మరోమారు నిరూపించారు రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్.

ప్రజాశక్తి-రామచంద్రపురం

1989 ఎన్నికల నుంచి 2024 ఎన్నికల వరకు వేర్వేరు పార్టీల్లో ప్రత్యర్థులుగా తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్ పోటీపడ్డారు. నాలుగు సార్లు ఒకరు, మూడుసార్లు ఒకరు ఎంఎల్‌ఎలుగా గెలుపొందారు. అప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలు తోట త్రిమూర్తులు గ్రూపు, పిల్లి బోసు గ్రూపులుగా విడిపోయారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పిల్లి సుభాష్‌చంద్రబోస్, టిడిపి నుంచి గుత్తుల శ్రీసూర్యనారాయణబాబు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా తోట త్రిమూర్తులు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా గెలిచిన తోట త్రిమూర్తులు టిడిపి గూటికి చేరుకున్నారు. 1994 ఎన్నికల్లోను ఆయనే గెలుపొందారు. గుత్తుల సూర్యనారాయణబాబు వివిధ పార్టీలు మారుతూ మనుగడ సాగించలేకపోయారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో పిల్లి సుభాష్‌చంద్రబోస్, తోట త్రిమూర్తులు ప్రధాన పోటీదారులుగా మారారు. 1999 ఎన్నికల్లో పిల్లి బోసు, తోట త్రిమూర్తులుపై తిరిగి విజయం సాధించారు. అనంతరం తోట ప్రజారాజ్యంలో చేరారు. పిల్లి బోస్ వైసిపి కండువా కప్పుకున్నారు. 2014 ఎన్నికల్లో పిల్లి బోసు ఓటమి చెందారు. 2019 ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలైన పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను మండపేట ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. వైసిపి తరుపున చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిడిపి తరపున తోట త్రిమూర్తులు పోటీపడ్డారు. వేణు 5వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ఓటమిపాలైన తోట త్రిమూర్తులు వైసిపిలో చేరిపోయారు. ఈ నేపథ్యంలో తోట పార్టీలో చేరికను ఇటు వేణు, అటు పిల్లి సుభాష్ చంద్రబోస్ తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ తోటను వైసిపిలో చేర్చుకున్నారు. ఆ సమయంలో వైసిపి అమలాపురం పార్లమెంటరీ బాధ్యతలను తోటకు అప్పగించారు. తరువాత పరిణామాల్లో బోసు రాజ్యసభకు పంపించడంతో త్రిమూర్తులును మండపేటకు ఇన్‌ఛార్జిగా వేశారు. ఇదే సమయంలో తోటకు ఎంఎల్‌సి పదవి ఇచ్చారు. తరువాత మంత్రి వేణుపై వ్యతిరేకత వచ్చింది. అవినీతి ఆరోపణలు సైతం ప్రచారం కావడంతో ఆయన్ని రామచంద్రపురం నియోజవర్గం నుంచి రాజమహేంద్రరం రూరల్‌కు ఇన్‌ఛార్జిగా నియమించారు. తోట సైతం పార్టీ మారడంతో నియోజకవర్గంలో టిడిపికి బలమైన కేడర్ కరువైంది. ఈ నేపథ్యంలో బిసి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యానికి ఇక్కడ ఇన్‌ఛార్జి బాధ్యతలను టిడిపి అధిష్టానం అప్పగించింది. నియోజకవర్గంలో అందర్నీ కలుపుకొని వెళ్లడంలో విఫలం కావడంతో రామచంద్రపురం సీటను అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్‌కు చంద్రబాబు కేటాయించారు.

కూటమి అభ్యర్థిగా ఉన్న వాసంశెట్టిన్ని ఎదుర్కొనేందుకు, బిసి, కాపుల ఓట్లు చీలకుండా ఉండేందుకు తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్‌చంద్రబోస్ కలిశారు. కాపుల ఓట్లు తోట త్రిమూర్తులు ద్వారా పిల్లి బోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్‌కు మళ్లించాలని, అదేవిధంగా మండపేట నియోజకవర్గంలో బలీయంగా ఉన్న బిసి ఓటర్లను తోట త్రిమూర్తులకు సపోర్ట్ చేసే విధంగా ప్రణాళిక రచించారు. అందులో భాగంగానే ఇంత వరకు ప్రత్యర్థులుగా ఉన్న వీరంతా ద్రాక్షారామంలో ఒక వేదిక ఏర్పాటు చేసుకొని తోట త్రిమూర్తులు అనుచరులు, పిల్లి బోస్ అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. తమ కలయిక చారిత్రాత్మక అవసరమని ఇక్కడ గ్రూపుల పోరును విడిచిపెట్టి ఐక్యంగా పిల్లి సూర్య ప్రకాష్‌ను గెలిపించాలని తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. మండపేటలో బిసిలంతా తోట త్రిమూర్తులకు విజయాన్ని అందించాలని బోసు కోరారు. నియోజకవర్గంలో వీరి కలయిక ప్రధాన చర్చనీయాంశమైంది. సాక్షాత్తు జిల్లా పరిషత్ సమావేశంలో ఒకరిపై ఒకరు చెప్పులు తీసుకున్న ఘటనలను సైతం మరచి ఆత్మీయ సమావేశంలో ఆలింగనాలు చేసుకోవడంతో అందరూ ఔరా..! అనుకున్నారు. వీరి కలయిక ఎన్నికల్లో విజయాలకు ఎలా సహకరిస్తుందో వేచి చూడాలి.



టిడిపి జెండాలను దహనం చేస్తున్న పార్టీ శ్రేణులు

అనపర్తిలో ఉద్రిక్తత

- బిజెపికి సీటు కేటాయించడంతో భగ్గుమన్న టిడిపి శ్రేణులు
- కంటతడి పెట్టుకున్న మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, బిక్కవోలు

టిడిపి నాయకులు, కార్యకర్తల నిరసనలతో అనపర్తిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పొత్తులో భాగంగా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సీటను బిజెపికి కేటాయించడంతో టిడిపి కార్యకర్తలు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. బుధవారం రాత్రి నుంచి మొదలైన ఆందోళనలు గురువారం తారాస్థాయికి చేరుకున్నాయి. టిడిపి పోస్టర్లు, జెండాలు, ఆ పార్టీ సింబల్ అయిన సైకిల్‌ను దహనం చేశారు. కార్యకర్తలను నిలువరించేందుకు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన తనయుడు మనోజ్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నల్లమిల్లి మాట్లాడారు. కార్యకర్తలు ఆందోళన చెందొద్దంటూ పిలుపునిచ్చారు. తనకు టికెట్ రాకుండా పెద్దకుట్ర జరిగిందనితనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించనున్నట్లు స్పష్టం చేశారు. ఓ దశలో కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రజల నిర్ణయం మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. టిడిపికి మద్దతు ఇవ్వబోనని, బిజెపికి ఓటు వేయమని చెప్పబోనని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో ఏ మాత్రం బలం లేని బిజెపికి ఎలా సీటు కేటాయిస్తారని ప్రశ్నించారు.

ఫలించని చంద్రబాబు మంత్రాంగం

నల్లిమిల్లిని రామకృష్ణారెడ్డిని బుజగించేందుకు చంద్రబాబు చేసిన ప్రయత్నం విఫలయత్నమైంది. చంద్రబాబు నల్లమిల్లికి ఫోన్ చేసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. రామకృష్ణారెడ్డి నిర్మొహమాటంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నియోజక వర్గ పరిస్థితిని, కార్యకర్తల ఆవేదనను వివరించారు. అక్రమ కేసులు ఎదుర్కొని పార్టీ కోసం ప్రాణాలొడ్డి పనిచేశానని తెలిపారు. గతంలో వైఎస్‌ఆర్ పిలిచినా పార్టీని వీడలేదని తెలిపారు. తమరి కోసం తెగించి పోరాడిన కొద్ది మందిలో తాను ఒకడినంటూ గుర్తు చేశారు.

కుటుంబ సమేతంగా ప్రజల ముందుకు వెళ్తా...

కుటుంబ సమేతంగా ప్రజల ముందుకు వెళ్లి తనకు తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి ప్రజల మద్దతు కోరతానని రామకష్ణారెడ్డి తెలిపారు. ఐదేళ్లలో వైసిపి తనపై ఎన్ని కుట్రలు చేసినా మట్టు బెట్టాలని చూసినా, తనపై 39 కేసులు, కార్యకర్తలపై 200 సుమారు కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదని గుర్తు చేశారు. టిడిపి కోసం అహర్నిశలు కష్టపడ్డానని అలాంటి తనకు టిక్కెట్టు ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తనకు టికెట్ రాకుండా ప్రస్తుత అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బావమరుదులు పనిచేశారన్నారు. టిడిపిలో తన కుటుంబానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు.

ఆర్మీ, నేవీ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ , జిల్లా ఎలక్షన్ అధికారి సూచనలతో గురువారం ఆర్మీ, నావీ విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని విఎస్ ఎం కళాశాల ఆవరణలో ఆర్మీ, నేవీ విద్యార్థులతో ఎన్నికల అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తహాశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసు, సిఐ దొరరాజు, ఎస్ఐ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకోవాలి


ఎన్‌సిసి విద్యార్థులంతా కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రామచంద్రపురం సిఐ పి.దొర రాజు, ఎస్ఐ కె.సురేష్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలో విఎస్ఎం కళాశాల ఆవరణలో ఎన్‌సిసి విద్యార్థులకు వారు దిశా నిర్దేశం చేశారు.

పేకేటి పాకల్లో ఎంఎల్‌సి తోట పర్యటన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శివారు పేకేటి పాకల్లో గురువారం రాత్రి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి నాయకులతో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సిఎం జగన్ పాలన సాగుతోందన్నారు. మరోసారి జగన్‌ను ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిద సీతానగరం సర్పంచ్ వరద చక్రవర్తి, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఓటు హక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకొని రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో ఓటర్లను కోరారు. ఓటు వేయడానికి వీలుగా కళాశాల విద్యార్థులు, విభిన్న ప్రతిభావంతులతో కొన్ని ప్రత్యేక క్రమబద్ధమైన ఓటర్ విద్య, ఎన్నికల్లో భాగస్వామ్యం పేరిట (స్వీప్) ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవి ధంగా ర్యాలీలు నిర్వహిస్తూ ఓటర్లలో చైతన్యం తీసుకువస్తున్నామని అన్నారు. సదరం సర్టిఫికెట్ ప్రకారం 40 శాతం కంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్న విభిన్న ప్రతిభావంతులు ఇంటి నుంచే ఓటింగ్ చేసే ఓట్ ఫ్రమ్ హోమ్ విధానం అమల్లోకి వచ్చిందన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులు, 85 ఏళ్ల వయస్సు దాటిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకపాత్ర పోషిస్తుం దన్నారు.

ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

ప్రిసైడింగ్, సహాయ ప్రెస్పైడింగ్ అధికారుల మూడో రోజు శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక గోదావరి భవన్ నందు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఇవిఎంలపై భౌతికంగా శిక్షణలో ఉన్న సిబ్బందికి అవగాహనను శిక్షణల నోడల్ అధికారి డిఆర్‌డిఎ పీడీ శివ శంకర్ ప్రసాద్ మాస్టర్ ట్రైనీలు పెంపొందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రయినర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది. రాజోలు న్యాయవాద సంఘ అధ్యక్షునిగా మామిడి శెట్టి సాయిబాబు, ఉపాధ్యక్షుడిగా చింతా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గొల్లమందల స్టాలిన్, కోశాధికారిగా వివి.నాగేశ్వరావు సంయుక్త కార్యదర్శిలుగా సిర్ర వెంకటేశ్వరరావు, గుబ్బల రజిత, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బి.ప్రేమ్ కుమార్, గర్నెపూడి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది జాలెం భాస్కర్‌రావు వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు వాడ్రేవు పాపయ్య పంతులు, పివి.కృష్ణం రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

'భాష్యం'లో అనధికార నిర్మాణాల నిలిపివేత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భాష్యం ప్రయివేటు స్కూల్ భవనంపై నగర పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణ పనులను పట్టణ ప్లానింగ్ అధికారులు నిలిపివేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డు కొండాలమ్మ చింత ప్రాంతంలో సర్వే నంబర్ 355/1 నందు భాష్యం స్కూల్ భవనం పై ఎటువంటి అనుమతులు లేకుండా పై అంతస్తు నిర్మాణానికి చేపడు తున్న సెంట్రింగ్ పనులను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. గతంలోనూ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుడదని హెచ్చరించినా, అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వచ్చిన సమాచారంతో నిర్మాణ పనులను అడ్డుకున్నారు. మరలా నిర్మాణ పనులు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



అనధికార నిర్మాణాలను అడ్డుకుంటున్న అధికారులు

ఉద్యోగాన్ని తొలగింపజేసిన టిడిపి నాయకులు

కంద్రిగ సర్పంచ్ నవదీప ఆవేదన

ప్రజాశక్తి -కొత్తపేట

మాది బిసిల పార్టీ బిసిలకు మేమే న్యాయం చేస్తామంటున్న టిడిపి వారు బిసి వ్యక్తికున్న ఉద్యోగాన్ని తొలగింపజేశారని కంద్రిగ సర్పంచ్ సాదే నవదీప ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు కంద్రిగలో గురువారంఆమె స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడారు. కంద్రిగలో వైసిపిలో చేరికల సందర్భంగా ఈనెల 24న కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గి రెడ్డి పాల్గొన్న సభకు నా భర్త శ్రీనివాస్ వెహికల్ పై తనను తీసుకువెళ్లి దూరంగా నిలుచున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో తన భర్తను ఉద్యోగం నుంచి అధికారులు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా బిసిలపై టిడిపి వారికి ఉన్న ప్రేమని ఆమె ప్రశ్నించారు. సమావేశంలో ఎఎంసి ఛైర్మన్ రెడ్డి రవి దేవి, మోడే కుర్రు సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు పితాని లక్ష్మీ, రామ తులసి తదితరులు పాల్గొన్నారు.



దాతకు చిత్రపటం అందిసున్నఆలయ సిబ్బంది

బాల బాలాజీ నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేశారు. బెంగుళూరుకు చెందిన శ్విష్ట కమలాకర్ రావు, తులసి వన లక్ష్మి దంపతులు పెళ్లిరోజు ప్రతి ఏటా నవంబర్13న అన్నదానము జరిపించు నిమిత్తం గురువారం రూ.10,001 అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్, ఇఒ గ్రంధి మాధవి తెలిపారు. దాత దంప తులకు అర్చకులుస్వామివారి చిత్రపటం అందజేశారు.

కేశవ స్వామి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జగన్మోహినీ కేశవ, గోపాల స్వామి దేవస్థానం హుండీ లను గురువారం లెక్కించారు. పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకమ్మ అన్నదాన సత్రం ఇఒ ఎమ్.రాధా కృష్ణ పర్య వేక్షణలో హుండీలను లెక్కించారు. 3 నెలల 1 రోజుకు రూ.4, 81, 256 సమకూ రిందని, ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానము హుండీల ఆదాయం రూ.1,25, 966 వచ్చాయని ఆలయ ఇఒ కృష్ణ చైతన్య తెలిపారు.

ఎంఆర్‌పిఎస్ నేతల సమావేశం

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

రోళ్లపాలెం నేదునూరి నతానియేలు గృహం వద్ద ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ముఖ్య నేతల సమావేశం అమలాపురం నియోజకవర్గ ఎమ్ఆర్‌పిఎస్ ఇంచార్జ్ ఆకుమర్తి రమేష్ మాదిగ అధ్యక్షతన గురువారం జరిగింది. జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ అధ్యక్షులు సవరపు భైరవమూర్తి మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లూటుకుర్తి చిన్న పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న గుంటూ రులో జరిగే రాష్ట్ర కార్యకర్తల సదస్సు విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమం లో ఎమ్ఆర్‌పిఎస్ ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు సత్తాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అమలాపురం

గత మూడు నెలలుగా అమలాపురం బ్లైండ్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించామని యోగా గురువు యోగా శ్రీనివాస్ తెలిపారు . శిక్షణ పొందుతున్న విద్యార్థులు యోగా ఆసనాలు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు పోలీస్ డిపార్ట్మెంట్ ఇన్‌స్పెక్టర్ ఆర్ఐ సీతారామ బహుమతులు అందజేశారు.

టిడ్కో హౌసింగ్ వద్ద గడప గడపకూ..

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణం 1వ వార్డు కొత్తూరు ఎస్‌సి కాలనీ టిడ్కో హౌసింగ్ బోర్డు వద్ద గురువారం గడపగడపకూ.. ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ రాబోతున్న ఎన్నికల్లో వైసిపి గెలిపించాలని కోరార. కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదం శెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ చైర్పర్సన్ కోలమూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

టెన్త్ పబ్లిక్ పరీక్షలు గురువారంతో ముగిశాయని ఎంఇఒ ఎ.నాగరాజు తెలిపారు. చివరి రోజు విద్యార్థుల సంస్కృతం పరీక్షలు రాశారని అన్నారు. కె.గంగవరం మండలంలో మొత్తం పది హైస్కూల్ విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. బాలురు 210 మంది బాలికలు 243 మొత్తం 453 మంది పరీక్షలు రాశారని, ఆరుగురు హాజరు కాలేదన్నారు.

కరవాక-ఓడలరేవు జాయింట్ రేవు వేలం

ప్రజాశక్తి -మామిడికుదురు

కరవాక -ఓడల రేవు జాయింట్ రేవు వేలం గురువారంరేవు జాయింట్ కమిటీ చైర్మన్ కరవాక సర్పెంచ్ రేకాడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. 2024-2025కు బహిరంగ వేలంలో హెచ్చు పాటదారుడు రేకాడి నాగ రాజు రూ.13లక్షల68వేలకు పాడినట్లు కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు మల్లాడి వడ్డీకాసులు, ఓడల రేవు సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశం

ప్రజాశక్తి మండపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో 22,23,24 వార్డుల బూత్ ఇన్ ఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథులు, నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీల పెంపు ఉండదన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 9వ వార్డు కౌన్సిలర్ తదితర్లు పాల్గొన్నారు.

గుడ్‌సీడ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం వన్నె చింతలపూడి కి చెందిన సరెళ్ల సంపదరావు కుమార్తె ప్రమీల పుట్టుకతోనే వికలాంగురాలు. ప్రమీల తిరిగేందుకు ట్రై సైకిల్ లేక పడుతున్న ఇబ్బందులను పలువురు అమలాపురం నియోజకవర్గ సీనియర్ వైసిపి యువజన నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు దష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన రమణారావు ప్రమీల అవసరాలకు ఆమె కుటుంబ సభ్యులకు గురువారం ట్రై సైకిల్ ను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ట్రై సైకిల్ అందజేసిన రమణారావుకు ప్రమీల, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రమీల కుటుంబ సభ్యులకు ట్రై సైకిల్ అందజేస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు

చంద్రబాబు హామీపై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అధికారంలో వస్తే మైనర్ పంచాయతీలకు రూ.కోటి అభివృద్ధి పనుల నిమిత్తం ఇస్తానని మాజీ సిఎం నారా చంద్రబాబు హామీ ఇవ్వడం హర్షణీమని అమలాపురం నియోజకవర్గ సర్పంచుల సమైక్య అధ్యక్షుడు, జి.అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు (రాము) గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సర్పంచులందరూ చంద్రబాబు ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామంలో ఉండే ప్రతి సర్పంచ్ టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు.

ఇద్దరు వాలంటీర్ల సస్పెన్షన్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం సమనస గ్రామంలో ఇద్దరు వాలంటీర్లను సస్పెండ్ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అమలాపురం ఎండిఒ గురువారం తెలిపారు.ఈ నెల 27న అమలాపురం మండలం కామనగరువు జిల్లా పరిషత్ పాఠశాల్లో స్థానిక వైసిపి నాయకులతో కలిసి విద్యార్థులకు బైబిల్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సమనస గ్రామంలో వాలంటీర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మేక వెంకన్న బాబు, ఉడుముల ప్రసాదరావు పాల్గొన్న విషయం తెలిసిందే.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-రాజోలు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజోలు ఎస్ఐ జి.పద్వీ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్ర చారం, ర్యాలీలు తదితర కార్యక్రమాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

వైసిపి శ్రేణులకు గొల్లపల్లి సూచనలు

ప్రజాశక్తి-రాజోలు

పార్టీ విజయం కోసం అందరూ కష్టించి పనిచేయాలని రాజోలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గురువారం తాటిపాకలో గహసారథులు, బూత్‌ఇన్ ఛార్జిలు, కార్యకర్తలకు ఎన్నికల నిర్వహణపై లని రాజోలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం అందరూ కృషి చేయాలన్నారు. 2014లో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు దాదాపు 100కు హామీలను మేనిఫెస్టో ద్వారా ప్రకటించడం జరిగిందన్నారు. వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. సిఎం వైఎస్ జగన్ పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రతిపక్ష టిడిపి అభివద్ధి జరగలేదంటూ అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఎంతో జాగ్రత్తగా ఉంటేనే అధిక మెజార్టీతో విజయాన్ని అందుకో గలుగుతామన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో అయినాపురం, చి ట్టి చెరువు సోమిదేవరపాలెం, క్రాప చింతలపూడి, క్రాపచింతలపూడిపాలెం వంటి సమస్యాత్మక గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం 60 మంది కేంద్ర బలగాలకు చెందిన సిఐఎస్‌ఎఫ్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ముమ్మిడివరం సిఐ ఎన్.కొండయ్య, ఎస్ఐ డి.సురేష్ బాబు, ఎఎస్ఐ జాన్ బాబు మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వీడియో కాన్ఫరెన్స్ టివి చోరీ

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ టీవీ చోరీకి గురైయింది. ఈ మేరకు గురువారం కార్యాలయ పరిపాలన అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాడు రామకృష్ణ మాట్లాడుతూ చోరీకి గురియైన టీవి సుమారు రూ.50 వేలు ఉంటుందని ఈ చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సారాబట్టీల ధ్వంసం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వెలిచేరు గౌతమి గోదావరి లంక ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలపై గురువారం ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా బట్టీలను ధ్వంసం చేసి నాటు సారా తయారు చేయటానికి నిల్వ చేసిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఏడిద రోడ్డులోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని యువకుని మృతదేహం లభ్యం అయింది. ఇతని వయస్సు సుమారుగా 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటాయని పూర్తి వివరాలు తెలియాల్సిందని విఆర్ఒ నాగూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ నాంచారయ్య తెలిపారు.

కోతి దాడిలో బాలికకు గాయాలు

ప్రజాశక్తి- గోపాలపురం

కోతి దాడిలో మూడేళ్ల బాలిక తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన గోతం బ్లెస్సి, పవన్ కుమార్ దంపతులు మూడేళ్ల బాలికతో కలిసి మండలంలోని పెద్దాపురం గ్రామానికి ఒక రైతు పొగాకు పంట పనులకు వలస వచ్చారు. ఈ క్రమంలో సాయంత్రం ఆడుకుంటూ ఉండగా కోతి ఆ బాలిక తలపై తీవ్రంగా దాడి చేసింది. పక్కనే ఉన్న రైతు చూసి కోతిని తరిమికొట్టాడు. వెంటనే బాలికను గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా వైద్యులు వెంటనే వ్యాక్సిన్ వేసి, తలకు సుమారు 40 కుట్లు వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాపను ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

సి-విజిల్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

పి.గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశంలో గురువారం ఎఫ్ఎస్‌టి, ఎంసిసి టీం సభ్యులతో సివిజిల్ యాప్ గురించి జిల్లా పంచాయతీ అధికారి, సివిజిల్ మోడల్ అధికారి దుండి రాంబాబు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పౌరులు ఎన్నికల నియమావళి కి సంబంధించి ఘటనలు గుర్తిస్తే విజిల్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు మద్యం, నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తిస్తే తక్షణం ఫిర్యాదు చేయవచ్చన్నారు. పౌరులు చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో ఈ యాప్ ద్వారా తెలుసుకొని వెసులుబాటు కల్పించారన్నారు. అదేవిధంగా ఎంసిసి విధులు గురించి టీం సభ్యులకు అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో పి. గన్నవరం నియోజవర్గ పరిధిలో టీం సభ్యులు తహాశీల్దార్లు, మరియు మండల పరిషత్ అధికారులు,పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ

మే 13 న జరగనున్న ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. మిలిటరీ రోడ్ శారదాదేవి ఆలయ ప్రాంతంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ భవనంలో ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటయిందన్నారు.

24 గంటలూ నిరంతరాయంగా పనిచేసేలా మూడు షిఫ్ట్‌లలో 12 మంది ఉద్యోగులు ఈ కంట్రోల్ రూమ్‌లో పని చేస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2349400కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్య, పరిశుభ్రతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎస్ఎసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'భావితరాల కోసం నిలబడదాం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని మురారి గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు వయోజన పరిశుభ్రత, ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, పాఠశాల హెచ్ఎం ఎన్.అమ్మాజీ, ఇన్‌ఛార్జ్ సాయిబాబా అభినందించారు . ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కె.తరుణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ఎం.రఘునాథ్, ఎస్.గోపి సాయిరామ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యంకు అభినందనలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుగా నియమితులైన రెడ్డి సుబ్రహ్మణ్యంను కాకినాడ రూరల్ నియోజకవర్గ టిడిపి కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవు వెంకన్న, పలవెల త్రిమూర్తులు గాయత్రి, కౌజు నెహ్రు, కర్రి శ్రీను, ఎజ్జల బాబ్జి కామేశ్వరరావు, కోన వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పెదపట్నం లో విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నం జమ్మి చెట్టు సెంటర్లో నిర్మించిన ఆలయం లో గురువారం వేగి వీర వెంకట సత్యనారాయణ, అనంత లక్ష్మీ దంపతులచే శ్రీ సీతా రామ చంద్ర అంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిపారు.

లయన్స్ క్లబ్ విజన్‌కు అవార్డులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ కాకినాడ విజన్‌కు లయన్స్ ప్రాంతీయ సదస్సులో పలు పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎంవిఎస్ఎల్.ప్రసూన మాట్లాడుతూ సామర్లకోటలో జరిగిన లయన్స్ ప్రాంతీయ సదస్సులో రీజియన్ చైర్మన్ సిహెచ్.శ్రీదేవి చేతుల మీదుగా 16 పురస్కారాలను అందుకున్నామన్నారు. ఉత్తమ క్లబ్, అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఉత్తమ సేవలకు పురష్కారాలు లభించాయని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్.శ్రీదేవి రెడ్డి, కోశాధికారి బి. శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో జల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

సకల జీవ కోటికి నీరే ఆధారమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి. సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక గిరి యం పేట పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో హెచ్ ఎం డి.త్రిమూర్తులు అధ్యక్షతన ప్రపంచ జల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జీవకోటికి నీరే ఆధారమని అన్నారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

చొప్పెల్లలో ప్రజాగళం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో గురువారం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరా పాల్గొన్నారు. బండారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామంలో కాపు కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టామని ఆది పూర్తి అయ్యే సరికి ప్రభుత్వం మారి పోయిందని వైసిపి ప్రభు త్వం వచ్చాకా అభివృద్ధిని మరుగున పడేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆల మూరు మండల మరియు చొప్పెల్ల గ్రామ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే వ్యవస్థల్లో మార్పులు

కొత్తపేట రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రజలు కోరుకునే విధంగా వ్యవ స్థల్లో సమూల మార్పు లు తీసుకొస్తామని ఉమ్మడి పార్టీల ఎం ఎల్ఎ అభ్యర్థి బం డారు సత్యానంద రావు అన్నారు. వాడపాలెం గ్రామంలో జరిగిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థలు సక్రమంగా లేకపోతే రాష్ట్రానికి ప్రజలకు నష్టం వాటిల్లటమే కాకుండా ప్రజల్లో అభద్రతా భావం ఏర్పడుతుం దన్నారు. కార్యక్రమంలో ఈదల సత్తిబాబు, బండారు వెంకట సత్తిబాబు మందపల్లి సోమశేఖర్, పడాల అబ్బిరాజు, దంగేటి చంటి, పడాల వెంక టేశ్వ రరావు, దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.